విశాలాంధ్ర విజయనగరం
పేజి నెం. 8
బుధవారం 18, సెప్టెంబర్ 2024

అలమండ వైద్యాధికారికి డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పదోన్నతి

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ పిహెచ్‌సీ వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న డా. కెవిఎస్. పద్మావతికి డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పదోన్నతి సాధించారు. ఆమెను పార్వతీపురం మణ్యం జిల్లాలో డిప్యూటీ డీఎంహెచ్‌వోగా నియమిస్తూ ఆదేశాలు వచ్చాయి. ఈవిషయం తెలుసుకున్న వెంటనే ఆసుపత్రి సిబ్బంది ముత్యాలమ్మ, నారాయణరావు తోపాటు స్టాఫ్ నర్సులు, ఎఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. మండలంలోని అలమండ పిహెచ్‌సిలో చాలాకాలంగా పనిచేస్తున్న పద్మావతికి మంచి వైద్యురాలిగా అటు ప్రజలలోనూ, ఇటు అధికారులలోనూ గుర్తింపు ఉంది. ఎటువంటి కోపాన్ని ప్రదర్శించకుండా రోగులకు చికిత్స చేయడంలో ఆమెకు ఆమె సాటి. ఇప్పటి వరకు అలమండ పిహెచ్‌సికి పరిశుభ్రతలో సైతం పలు అవార్డులు వచ్చాయంటే అంతా ఆమె కృషే అని చెప్పవచ్చు. పలుమార్లు ఉత్తమ వైద్యాధికారిణిగా అవార్డులను సైతం తీసుకున్నారు. ఆమెకు పదోన్నతి పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన వినియోగించుకోవాలి

కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: సుదీర్ఘ చరిత్ర విశాలాంధ్ర ప్రచురణ సంస్థ సొంతమని కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్నారు. విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను మంగళవారం. ఆయన ప్రారంభించారు. విజయనగరం పట్టణంలోని గురజాడ కేంద్ర గ్రంథాలయంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.పుస్తక ప్రదర్శన ప్రారంభించిన అనంతరం కలెక్టర్ తొలి పుస్తకాన్ని కొనుగోలు చేశారు.ప్రదర్శనలో పుస్తకాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. విశాలాంధ్ర పబ్లికేషన్స్ తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశనుంచే తనకు పఠనాసక్తి వుండేదనీ,విశాలాంధ్ర లో తక్కువ ధరకు మంచి పుస్తకాలు లభించేవన్నారు.దశాబ్దాల కు పైగా ఒక ప్రచురణ సంస్థ నిలిచి వుండడం గొప్ప విషయమన్నారు.విజయనగరం జిల్లా లో విద్యాధికుల సంఖ్య ఎక్కువనీ, వారంతా పుస్తక ప్రదర్శన వినియోగించుకోవాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులు, యువత పుస్తకాలను చదవాలని ఆకాంక్షించారు.పుస్తక ప్రదర్శన నిర్వాహకులను కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ అభినందించారు.

విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ ఎస్ ఇబ్రహీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఎడి డి రమేష్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విశాలాంధ్ర విజ్ఞాన సమితి సభ్యులు పి. కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు, తహశీల్దార్ కూర్మనాధరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి లక్ష్మి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సునీల్, నాగభూషణం, గౌరీశంకర్, విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ఇన్చార్జ్ వేణు,విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ బి నాగేంద్ర ప్రసాద్, ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి

జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా మాత్రలు పంపిణీ

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-జామి: విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్య పై ఏకాగ్రత కలుగుతుందని, చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. పిల్లలు ఎంత తింటే అంత పెట్టాలని, వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉండాలని, తరగతి లో ఎక్కువ మంది పిల్లలు బరువు తక్కువగా కనపడుతున్నారని అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా మండలంలోని కుమరాం కే.జి.బి.వి పాఠశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని, అవసరమైతే డబల్ రేషన్ తీసుకోవాలని, మరో 4 నెలల తర్వాత వస్తాను, అందరూ బరువు పెరగాలని తెలిపారు. బరువు పెరిగి బలంగా ఉండాలని, అప్పుడే వ్యాధులను తట్టుకునే శక్తి కలుగుతుందని అన్నారు. ప్రతి 6 నెలలకు ఒక సారి అల్బెండజోల్ మాత్రలు మింగాలని, అలాగే ప్రతి విద్యార్థికి రెగ్యులర్ తనిఖీ లు జరగాలని ఏ.ఎన్.ఎం కు సూచించారు. బాగా తినండి, బాగా చదవండి, ఆరోగ్యం పై అవగాహన కలిగించుకొండనివిద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు వ్యాధుల పై అవగాహన కలిగేలా ప్రదర్శించిన స్కిట్ , జిల్లా కలెక్టర్ గురించి మాట్లాడిన తీరు ఆకట్టుకున్నాయి. కలెక్టర్ వారిని అభినందించారు. దగ్గరే ఉండి వారితోనే మాత్రలు మింగించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో డి.ఎం.హెచ్.ఓ డా.భాస్కర రావు, జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ కుమార్, బాలల ఆరోగ్య సురక్ష డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డా. సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ ఐ. కృష్ణలత, ఎమ్ఈఓ-1 జె.జయశ్రీ,,ఎంఈఓ-2 కె. గంగరాజు, ప్రిన్సిపాల్ బి. జ్యోతి , అలమండ పి హెచ్ సీ సిబ్బంది, విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ పోటీల్లో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక ఇందు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 13, 14 ,15 తేదీల్లో శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో జిల్లాకు చెందిన పెద్ద నడిపల్లి హైస్కూల్ విద్యార్థిని కె.ఇందు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది . ఈమె ఈనెల 29 నుండి జమ్మూ కాశ్మీర్లో జరగ బోయే జాతీయ పోటీలలో పాల్గొననున్నారు. ఈమె ఎంపిక పట్ల కార్యదర్శి ఎం రామారావు వర్కింగ్ ప్రెసిడెంట్ కే గోపాల్ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: విద్యార్థులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని 1-19 సంవత్సరాల మధ్యలో పిల్లలు రక్తహీనత నివారణ కొరకు నులిపురుగుల నివారణ కు అల్బండ జోల్ మాత్రలు వాడాలని అప్పుడే ప్రతి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. మండలంలో 582 2 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ కార్యక్రమము లక్ష్యంగా పెట్టుకున్నామని ఆమె తెలిపారు. ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కారెడ్ల ఈశ్వరరావు, ఎంపిడిఓ కే రూపేష్, ఎం.ఇ.ఓ సిహెచ్. కూర్మారావు, వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

ఎమ్మెల్యే నాగ మాధవి

విశాలాంధ్ర-డెంకాడ: స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం డెంకాడ మండలం డెంకాడ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి హాజరైనారు ఈ సందర్భంగా ఆమె ప్రజలతో ప్రతిజ్ఞ చేసి వీధులను శుభ్రంగా ఉంచాలని కోరారు అనంతరం మానవహారం చేపట్టి అవగాహన ర్యాలీ నిర్వహించారు అందరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూప రాణి ఎమ్మార్వో పద్మావతి సంబంధిత అధికారులు ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు వైయస్సార్సీపి పార్టీ సీనియర్ నాయకులు రొంగలి కనక సింహాచలం తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజేషన్ సెక్రటరీ కలిదిండి పానిరాజు(పెదతాడివాడ) చిరంజీవి రాజు. రామ్మూర్తి .బిజెపి జిల్లా అధ్యక్షులు బూర్ల.శ్రీధర్ గ్రామ సర్పంచ్ పతివాడ గౌరీ తెలుగుదేశం పార్టీ జన సేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ కళాశాల విద్యార్థికి తైక్వాండోలో కాంస్య పతకం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ & పీజీ కళాశాల లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ నూరున్నిష ఈనెల 11 నుంచి 14 వరకు జిల్లా మల్టి పర్పస్ ఇండోర్ స్టేడియం, ధిండిగల్, తమిళనాడు లో జరిగిన ఖేలో ఇండియా సౌత్ వెస్ట్ జోన్ 2వ అస్మిత తైక్వాండో లీగ్ లో తృతీయ స్థానం సంపాదించి కాంస్య పతకం పొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ జాతీయ స్థాయి పోటీలు అక్టోబర్ నెలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభ లో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ నూరున్నిష ను అభినందిస్తూ జాతీయ స్థాయిలో కూడా మంచి గా రాణించి పథకాలను పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి. సూరపు నాయుడు పాల్గొన్నారు.

సీతం కళాశాలకు సియస్‌సి నుండి

ఉత్తమ కళాశాలగా గుర్తింపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగలో గల సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా. డివి రామమూర్తి కి కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటీస్సీన్ (సియస్‌సి) నుండి ఉత్తమ ప్రిన్సిపాల్ గా అత్యుత్తమ పురస్కారం లభించింది. ఈ పురస్కారం ప్రతి సంవత్సరం డా. సర్వేపల్లి రాధాకృష్ణ గారి జన్మదిన సందర్బంగా అందించబడును. ఈ పురస్కారం లభించినందుకు కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణరావు, వివిధ విభాగధిపతులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు. అదనముగా ఉత్తమ విద్యను అందిస్తున్న సీతం కళాశాలకు ప్రత్యేక పురస్కార రూపేణా ప్రశంసాపత్రం కూడా అందజేయబడినది. ఈ పురస్కార సభలో ప్రసంగిస్తూ వై. రామ్మోహన్ ఈ పురస్కారాలు భారత స్థాయి లో కేవలమూ అత్యుత్తమ స్థాయి లో ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తులకు, సంస్థలకు మాత్రమే అందించ బడుతున్నాయని ఈ కోవకు సీతం కళాశాల చెందడం ఎంతో హర్షణీయ మని తెలిపారు. ఇటువంటి పురస్కారములు లభించినందుకు అభినందిస్తూ సీతం కళాశాల చైర్మన్ బొత్స సత్యనారాయణ, సీతం కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా. బొత్స ఝాన్సీలక్ష్మి సందేశాలను వినిపించారు..

డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం సబ్ డివిజన్ డిఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన ఎం.శ్రీనివాసరావు మంగళవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతంగా కలగకుండా చర్యలు చేపట్టాలని, గంజాయి నియంత్రణకు ఆకస్మికంగా డైనమిక్ వాహన తనిఖీలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలకు యువత ఆకర్షితులు కాకుండా కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులను చైతన్యపర్చి, వాటికి దూరంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు కు. ఆదేశించారు.

పేదవారికి స్వచ్ఛమైన పాలన అందించడమే జనసేన లక్ష్యం

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పేదలకు స్వచ్ఛమైన పాలన అందించడమే జనసేన పార్టీ లక్ష్యమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. నెల్లిమర్ల మండల వైఎస్సార్సీపీ కన్వీనర్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, చనమల్లు ఇందిర, నగర పంచాయతీ 15వ వార్డు కౌన్సిలర్ జానా సంధ్యారాణి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జానా ప్రసాద్, ప్రముఖ న్యాయవాది అప్పికొండ రవికుమార్, గుషిణి ఎంపీటీసీ సభ్యురాలు చనమల్లు స్వాతి, నెల్లిమర్ల మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పాండ్రంకి మహాలక్ష్మి తదితరులు మంగళవారం జనసేన పార్టీలో చేరారు. వారితో పాటు పార్టీలో చేరిన 300 మంది నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే మాధవి, నాయకుడు లోకం ప్రసాద్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించి, ప్రజాసేవ చేసేందుకు అవకాశం ఇచ్చారని చెప్పారు. పార్టీలోకి వచ్చిన వారు పార్టీ అభివృద్ధితో పాటు ప్రజాసేవకు కృషి చేయాలని కోరారు. అధికారులంతా న్యాయం వైపు ఉండాలని, ఎక్కడైనా అవినీతి జరిగితే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. చంపావతి జలాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించి, నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ నాయకుడు కాకర్లపూడి శ్రీనివాసరాజు మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, 16వ వార్డు కౌన్సిలర్ పాండ్రంకి సత్యవతి, నాయకులు రవ్వా నాని, అంబళ్ల అప్పలనాయుడు, యడ్ల గోవిందరావు, ఎంఎం నాయుడు, నల్లి చంద్రశేఖర్, బాల అప్పలరాజు, జమ్ము నారాయణరావు, భాను ప్రకాష్, కరిమజ్జి గోవింద, మొయిద లక్షణరావు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్‌లపై చర్యలు తీసుకోవాలి : ఆర్డిఓ కి వామపక్షాల వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి: 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సిబిఎం స్కూల్ సుమారు 100 కోట్లపైగా విలువచేసే భూమిని అక్రమంగా అన్యాయంగా సిబిఎం స్కూల్ కరస్పాండెంట్ ను అతనికి సహకరించిన రెవెన్యూ, సబ్ రిజిస్టర్, విద్యాశాఖ అధికారులపై దర్యాప్తు జరిపి కేసు నమోదు చేసి వాళ్ళని జైల్లో పెట్టాలని కొనేవారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిశ్రీ సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శంకర్రావు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మం నాయుడు కోరారు. ఒక ట్రస్ట్ కు సంబంధించి ఎలా కొనుగోలు అమ్మకాలు చేస్తారని ఇది పూర్తిగా చట్ట వ్యతిరేకమైనదని తక్షణమే తన చర్యలు తీసుకోవాలి ఆర్డీవో కి విజ్ఞప్తి చేశారు. తప్పనిసరిగా దీనిపై దర్యాప్తు జరుపుతామని హామీ ఇచ్చారు.

గద్దెను పరామర్శించిన కళ...

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మాజీ విప్ గద్దె బాబురావుని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు మంగళవారం నాడు పరామర్శించారు. గద్దె బాబురావు కు ఇటీవల కంటికి సంబంధించి సస్త్ర చికిత్సలు జరగడంతో ఆయన ఇంటి నందు విశ్రాంతి తీసుకుంటు న్నారు. విషయాన్ని తెలుసుకున్న కళా వెంకట్రావు గద్దె బాబురావును పరామర్శించి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, మాజీ రెస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విస్నిగిరి శ్రీనివాసరావు, గరివిడి మాజీ ఎంపీపీ పైలబలరాం, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, మహిళా ప్రతినిధులు హారతి సాహూ, తదితర్లు పాల్గొన్నారు.

ఈ- పంట లో నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో సుమారు 5000 ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ, ఉద్యాన పంటలు ఉన్నాయని వ్యవసాయ అధికారి వి.హరికృష్ణ తెలిపారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు చేసుకునే సమయం దగ్గర పడిందన్నారు. మండలంలో ఇంకా సుమారు 100 ఎకరాల వరి పంట, 700 ఎకరాల ఉద్యాన పంటలు ఈ- క్రాప్ లో నమోదు చేయవలసి ఉంది. కావున ప్రతి రైతు తాను వేసిన పంటను విధిగా దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో ఈ- పంట లో నమోదు చేసుకోవాలి అని అన్నారు.ఈ-క్రాప్ లో నమోదు చేసుకోవడం వలన పంట భీమా, ధాన్యం అమ్మకం, సున్న వడ్డీ పంట రుణాలు కు వర్తిస్తుంది అని తెలిపారు. ఈ- పంటకు గడువు ఈనెల 23 లోపు ఈ - పంటలు- ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. ఈనెల 25 నుండి 27 లోపు సామాజిక తనిఖీ జరుగుతుందని 28, 29 తేదీలలో ఈ పంట లో నమోదుకాని వారి అర్జీలను స్వీకరిస్తామన్నారు. 30న ఈ పంట నమోదు చేసుకున్న వారి వివరాలు ను రైతు సేవా కేంద్రంలో ఉంచుతామన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర -విజయనగరం: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని గురజాడ కేంద్ర గ్రంథాలయాన్ని కలెక్టర్ డా.బి. ఆర్. అంబేద్కర్ మంగళవారం సందర్శించారు. గురజాడ కళాక్షేత్రం వద్ద విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లక్ష్మి ఆహ్వానం మేరకు గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వున్న విద్యార్థులతో మాట్లాడి వారు ఏ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఇక్కడ చదువు తున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ విద్యార్థులకు అందుబాటులో వున్న పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాల లభ్యత తదితర అంశాలను తెలుసుకున్నారు. గ్రంథాలయ నిర్వహణకు వనరుల లభ్యతపై సంస్థ కార్యదర్శిని ఆరా తీశారు. ప్రతిపాదనలు సమర్పిస్తే గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పరంగా తగిన సహకారం అందించే ప్రయత్నం చేస్తామన్నారు.

ఏపీ స్టేట్ మీట్ 2024లో దుర్గా వరప్రసాద్ కు కాంస్యం

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఈ నెల 14, 15 తేదీలలో అమలాపురం లో జరిగిన ట్వల్ఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మీట్ 2024 నందు క్లాసిక్ పవర్‌లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ లో ద రోయల్ జిమ్ గరివిడి కి చెందిన దుర్గా వర ప్రసాద్(కోచ్) మాస్టర్స్ 1 బెంచ్ ప్రెస్ విభాగంలో కాంస్యపతకం సాధించగా. ఎస్.రేణుకా కళ్యాణి 84కేజీల జూనియర్ విభాగంలో మొత్తం వెయిట్ 250 కేజీల సిల్వర్ పతకం సాధించారు. ద రోయల్ జిమ్ గరివిడి మొత్తం టీమ్ ఈ విజయాలను సంబరాలు జరుపుకుంటోంది మరియు భవిష్యత్తులో మరిన్ని సాధనల కోసం కృషి చేస్తోంది అని కోచ్‌దుర్గ వర ప్రసాద్ మరియు కోచ్ శ్వేత తెలిపారు.

ప్లాస్టిక్ రహిత బొబ్బిలికై సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ ప్రజలు వ్యాపార వర్గాలు ప్లాస్టిక్ రహిత బొబ్బిలి కోసం మున్సిపల్ సిబ్బందికి సహకరిం చాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ కవర్లు సంచులు వినియోగిస్తే అటువంటి వ్యాపారుల పైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిషేధిత ప్లాస్టిక్ వల్ల అనేక అనర్ధాలు ఉన్నాయ ని కాలుష్య నివారణకు సమాజంలో ప్రతి ఒక్కరూ పేపరు క్లాత్ తయారు చేసిన కవర్లు సంచులు వినియోగించాలని కోరారు. స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు , మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది, అన్ని సచివాల యాల సెక్రటరీలు మరియు మెప్మా ఎస్.హెచ్.జి. మెంబర్లతో పురపాలక సంఘ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల మెంబర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ప్రారంభం

లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అందజేసిన ఎమ్మెల్యే అదితి

విశాలాంధ్ర-విజయనగరం: పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని దేశ ప్రధాని గౌరవ నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. పట్టణ ప్రాంత పేదలకోసం పిఎంఏవై అర్బన్, గ్రామీణ ప్రాంతాలకోసం పిఎంఏవై గ్రామీణ్ పథకాలను ప్రవేశపెట్టారు. లబ్దిదారులకు ఇళ్లు పంపిణీ చేశారు. ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. పిఎంఏవై ప్రారంభ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితీ విజయలక్ష్మీ గజపతిరాజు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ తిలకించారు. పిఎంఏవై గ్రామీణ్ పథకం క్రింద దుప్పాడకు చెందిన టి.రామయ్యమ్మ, మజ్జి ఈశ్వరమ్మ, యెజ్జిపురపు రాజేశ్వరి, పిఎంఏవై అర్బన్ పథకం క్రింద విజయనగరం కొండకరకాం లేఅవుట్‌లో ముద్దాడ లత, విజయనగరం పట్టణంలో రఘుపాత్రుని శశికళ, రాజాన చంద్రకళ ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయగా, వారికి ఇళ్ల తాళాలను అందజేశారు. ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకొని ఇళ్లను పూర్తి చేసుకున్నందుకు లబ్దిదారులను ఎంఎల్ఏ అభినందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, మెప్మా పిడి సుధాకరరావు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణ్, టిడ్కో ఈఈ జ్యోతి, ఇతర అధికారులు, పెద్దసంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ ... ప్రమాదం

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు : ఇరువురు దుర్మరణం

విశాలాంధ్ర-డెంకాడ: దైవదర్శనానికి వెళ్లి వస్తూ ఆగి ఉన్న లారీని కారుతో ఢీ కొట్టి ఇరువురు దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని మోదవలస గ్రామంలో 26వ జాతీయ రహదారిపై మంగళవారం వేకువజామున ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదానికి సంబంధించి డెంకాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం పట్నం ఇప్పిలి వీధికి చెందిన నమ్మి మనోజ్ కుమార్(30), విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం మండలం రాజుల తాళ్లవలస గ్రామానికి చెందిన అలమండ శ్యాంప్రసాద్(31) ఇరువురు కారులో విశాఖపట్నం నుండి విజయనగరం వైపు వస్తు మోదవలస గ్రామంలో రహదారిపై ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీ కొట్టి స్పాట్లో మృతిచెందారు. మూడు రోజుల క్రితం మనోజ్ కుమార్, శ్యాం ప్రసాద్ తో కలిసి మరోఇరువురు కారులో తిరుపతి దేవస్థానమునకు దర్శనం కోసం వెళ్లి తిరిగి వస్తూ విశాఖపట్నంలో ఇరువురిని దింపి, మరో పావుగంటలో విజయనగరం మనోజ్ కుమార్ ఇంటికి చేరుకునే లోపే రోడ్డు ప్రమాదం సంభవించింది. టీ కోసం ఆగి ఉన్నలారీని కారుతో బలంగా ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అవడంతో మృతులు ఇరువురిని తీసేందుకు చాలా సమయం పట్టింది. స్థానికులు డెంకాడ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై ఏ సన్యాసినాయుడు తమ సిబ్బందితో వచ్చి మనోజ్ కుమార్ తండ్రి నమ్మి భాస్కర్ రావు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మృతులను విజయనగరం జిల్లా కేంద్ర ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇలా ఉండగా మనోజ్ కుమార్ కు ఏడాది క్రితమే మాధురితో వివాహమైందని తండ్రి భాస్కరరావు కన్నీరు మున్నీరై తెలిపారు.

పాత బగ్గాం లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య

విశాలాంధ్ర -గజపతినగరం : మండలంలోని పాతబగ్గం గ్రామంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఉందని దానికి స్పందించి ఆ గ్రామ సర్పంచ్ లంక పద్మావతి భర్త లంక చిన్నమనాయుడు టిడిపి నాయకులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి తీసుకొని వెళ్లారు అయన వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అనంతరం విద్యుత్ అధికారి ఏడికి తమ సమస్యను వినతి పత్రాన్ని మంగళవారం అందించారు ఆయన స్పందిస్తూ త్వరితగతిన పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

సిబిఎం బాలికల హై స్కూలు కు చెందిన స్థలాన్ని అమ్మిన వారిపై, కొనుగోలు చేసిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం లో సుమారు 110 సంవత్సరములు చరిత్ర కలిగి ఉన్న సిబిఎం. బాలికల ఉన్నత పాఠశాల స్థలం సుమారు 1ఎకరం 20సెంట్లు భూమినీ సిబిఎం ట్రస్ట్ ప్రతినిధిగా చెప్పుకుంటూ కాకినాడ కు చెందిన రత్న కుమార్ పట్టణం కు చెందిన వైస్సార్సీపీ ముఖ్య నాయకుడు, లోక బంధు విద్యాసంస్థ ల అధినేత తూముల భాస్కర్ రావుకు గుప్పు చప్పుడు కాకుండా తప్పుడుమార్గంలో 2023లో సుమారు 9నెలలు క్రితం జిల్లా చీపురుపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గుప్పుచప్పుడు లేకుండ డాక్యుమెంట్ నెంబర్ 5671/2023లో రిజిస్ట్రేషన్ చేయదానికి అఖిల భారత విద్యార్థి ,యువజన సంఘాలుగా ఖండిస్తున్నామని. సిబిఎం స్కూలును అమ్మిన రత్న కూమార్ పైన కొనుగోలు చేసిన తూముల భాస్కర్ రావులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో పెట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి శ్రవణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై పట్టణంలో ఉన్న యాదవ వీధి జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి శ్రావణ్ లు మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డున ఉండి ఎంతో పేరు ప్రఖ్యాతులుగాంచిన సీబీఎం స్కూల్ ఎంతో మంది పేద మధ్యతరగతి విద్యార్థిని లకు ఉచిత విద్య అందించే పాఠశాల ను ఎవ్వరికీ తెలియకుండా చీపురుపల్లిలో రిజిస్ట్రేషన్ చేయడంలో అప్పట్లో తహశీల్దార్‌గా విధులు నిర్వహించే రాజేశ్వరరావు పాత్ర ఉందని. సిబిఎం స్కూల్ టైటిల్ డీడ్ ప్రకారం 20సెంట్లు స్థలం 1558.9 చదరపు గజాలు. గజలలోకి మర్చి రిజిస్ట్రేషన్ చేయటం లో బొబ్బిలి సబ్ రిజిస్టరు అప్పటి రెవెన్యూ డివిజనల్ అధికారి శేష శైలజా , చీపురుపల్లి సబ్ రిజిస్టర్ యొక్క హస్తం ఉందని సంబంధిత శాఖ అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు దర్యాప్తు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

బొబ్బిలి సిపిఎం చర్చి కి సంస్థకు సంబంధించికొన్ని వేల మంది ఉన్నప్పటికీ ఎవరి కి ఎరకమైన సమాచారాన్ని ఇవ్వకుండా సీబీసీఎస్ సంస్థ తరపున రత్న కమార్ కొంతమంది రెవెన్యూ అధికారులను తప్పుతావ పట్టించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టులో. కేసు పెండింగ్లో ఉండగా ఏవిధంగా 22 ఏ నుండి ఏవిధంగా తొలగించి రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేస్తారని వారు ప్రశ్నించారు. సుమారు 100కోట్లు విలువ చేసే సిబిఎం స్కూల్ భూము ను కోమటిపల్లి లో ఉన్న పనికిరాని విలువ లేని భూములతో బాధలయింపు చేసాము కొనుగోలు చేయలేదు అని పత్రిక ముఖముగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్ బందు విద్యాసంస్థల అధినేత తూముల భాస్కరరావు చెప్పటం హాస్యస్పదంగా ఉందన్నారు . పేద విద్యార్థులకు విద్యను అందించే ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలను కారు చావుకగా కొనుగోలు చేయటం చట్టరీత్యా నేరం.. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతంచేసిసిబిఎం స్కూలును కాపాడుకుంటామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్. ఏఐఎస్ఎఫ్ నాయకులు బి తులసి. ఎం అరుణ్ కుమార్. పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సెక్రెటరీ లతో డిపిఓ శ్రీధర్ రాజా సమావేశం

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డిపిఓ శ్రీధర్ రాజా అధ్యక్షతన ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ కార్యదర్శిలతో సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సమావేశంలో చెత్త నుండి సంపద తయారీ వాటర్ హెడ్ ట్యాంకులు పరిశుభ్రత గూర్చి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ ఈవోపీఆర్డి పప్పు సుదర్శనం వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

అయ్యకోనేరు పరిసర వ్యర్థాల తొలగింపు

విశాలాంధ్ర-విజయనగరం: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ సందర్భంగా పట్టణంలోని అయ్య కోనేరు ప్రాంతంలో పేరుకుపోయిన వ్యర్థాలను బిజెపి నాయకులు, కార్యకర్తలు తొలగించారు.. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అయ్యకోనేరు ప్రాంతంలోని చెత్తలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, అసెంబ్లీ కన్వినర్ ఇమ్మంది సుధీర్, మహిళా మోర్చా అధ్యక్షులు గండికోట శాంతి, పానగిపల్లి అశోక్, మండల అధ్యక్షులు ఇప్పిలి గోపాలకృష్ణ, కంది సీతారాం, పసుపునాటి గిరిబాబు, నీలపు దేవి,అప్పలనాయుడు గారు, అప్పారావు దొర, మహేష్, బూర జగ్గారావు, పాల్గొన్నారు.

అయ్యకోనేరు...పరిశుభ్రం

స్వచ్ఛతా హీ సేవతో వ్యర్థాలు మాయం

విశాలాంధ్ర-విజయనగరం: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం లో భాగంగా. విజయనగరం పట్టణంలోని అయ్యకోనేరులో వ్యర్థాలను,చెత్తలను మంగళవారం తొలగించారు. స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతినగరం కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు స్వయంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు ఏర్పాటు చేసిన మానవ హారంలో ప్రజలతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, రెడ్ క్రాస్, విద్య వాణిజ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. చెరువు చుట్టూ 1.6 కిలోమీటర్ల మేర మానవహారం గా ఏర్పడ్డారు. ఇందులో 9,500 మంది పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అందరిచే స్వచ్ఛతా హీ సేవ ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం చెరువు పరిసరాలలో ఉన్న చెత్తాచెదారాలను అందరూ కలిసికట్టుగా పరిశుభ్రపరిచారు. చెరువు అంతర్భాగంలో ఉన్న చెత్తను ప్లాస్టిక్ వ్యర్థాలను ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీ సభ్యులు స్వచ్ఛందంగా తొలగించారు. శాసన సభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ఎంతో ఉత్కృష్టమైనదని అన్నారు. ప్రజా సహకారంతో నగరం స్వచ్ఛత దిశగా పయనిస్తుందన్న ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ప్రతిరోజు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అంటూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అలాగే అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు నగరంలోని అనేక ప్రాంతాలలో వివిధ స్వచ్ఛత కార్యక్రమాలలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పణుకువలస గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హి సేవ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో మంగళవారం పణుకువలస గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హి సేవ(ఎస్ హెచ్ఎస్) కార్యక్రమం ఎంపిడిఓ ఎస్. రామకృష్ణ ముఖ్యఅతిథి గా ప్రారంభించటం జరిగింది. అలాగే అగ్రికల్చర్ ఏఓ, గోపాలవలస సర్పంచ్ జీ. వెంకట్రావు, సోముదువలస సర్పంచ్ సత్యాన్నారాయణ, వార్డ్ మెంబెర్స్, ప్రజాప్రతినిధులు, సచివా లయ సిబ్బంది, అలాగే పణుకువలస ఎంపీపీ స్కూల్ పిల్లలు సిబ్బంది ,ఎస్ హెచ్ జి మహిళలు, ఎమ్‌జిఎన్ఆర్ ఈజిఎస్ మేట్ లు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా మొదట స్వచ్ఛత కోసం ప్రతిజ్ఞ చేయడం ,మానవ హారం, తరువాత స్వచ్ఛత ర్యాలీ చేయడం జరిగింది. అలాగే గ్రీన్ అంబాసిడర్ కు హెల్త్ చెక్ అప్ చేయడం జరిగింది. అలాగే అమ్మ పేరున మొక్కలు నాటారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వల్ల పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు అవునాపు విజయ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అంబటి సత్రం జంక్షన్ వద్ద గల భాను మల్టీ స్పెషాలిటీ చెస్ట్ కేర్ క్లినిక్ వద్ద క్యాన్సర్ ఉచిత పరీక్ష శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అవనాపు విజయ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులు కేవలం వ్యాపార దృక్పథంతోనే కాకుండా పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వారికి వైద్య సేవలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ అవనాపు భాను ప్రకాష్ మాట్లాడుతూ ఆస్మా తదితర రోగాలతో బాధపడుతున్న పేదవారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఊపిరితిత్తుల వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ సుధా కుమారి బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి పట్టణంలోని అంబటి సత్రం, శివాలయం వీధి, కమ్మ వీధి, అశోక్ నగర్, కాటవీధి, నాగ వంశపు వీధి, లంకాపట్నం, కొత్తపేట తదితర ప్రాంతాల నుంచి రోగులు అధిక సంఖ్యలో వచ్చి వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ళ..

విశాలాంధ్ర-వేపాడ : మండలం లోని పాటూరు గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా నిర్మించిన నూతన గృహాన్ని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మంగళవారం ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ స్వచ్ఛత పరిసరాల శుభ్రత పై అవగాహన కలిగే విధంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆమె, మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలని,అలాగే ప్రతి ఒక్కరికి గూడు ఉండాలనే లక్ష్యంతో ప్రధాన మంత్రి ఆవాష్ యోజన 2.0 పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,గోగాడ జగన్నాథంనాయుడు,భోజంకి మహేష్, చల్లా వెంకటరావు,గొర్రిపోటు రాము, బుద్ధ అప్పలనాయుడు,గోకేడ నాగభూషణం,గుంటపల్లి దేముడు నాయుడు, కొటాన అప్పలనాయుడు, గ్రామ సర్పంచు కోట్యాడ వెంకటలక్ష్మి ఎంపీటీసీ ద్వారపూడి మంగ, తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలతో పాటు మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ ఎంపీడీఓ పట్నాయక్, తహసిల్దార్ కే.సన్యాసి నాయుడు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : దైవిక వాస్తుశిల్పి, విరాట్ విశ్వకర్మ జయంతి వేడుక ఘనంగా జరిగింది. జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా హాజరై, భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భగవాన్ విశ్వకర్మ విశ్వసృష్టికర్త అని పేర్కొన్నారు. అత్యంత ప్రాధాన్యత ఉండబట్టే విశ్వకర్మ జయంతిని ప్రభుత్వ పండుగగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు. విశ్వకర్మ పేరుతో కేంద్రప్రభుత్వం విశ్వకర్మ యోజన ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకాన్ని అర్హులందరికీ వర్తింపజేస్తామని అన్నారు. అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు విశ్వకర్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో విశ్వకర్మ ఆరాధన అనాధిగా వస్తున్న ఆచారమని అన్నారు. ముఖ్యంగా పనిముట్లతో, యంత్రాలతో వృత్తులు నిర్వహించేవారు విశ్వకర్మకు ప్రధాన ఆరాధకులని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో పారిశ్రామిక రంగంలో ఎంతో ముఖ్యమని, ఈ రంగానికి ఈ కార్మికులే మూలాధారమని జెసి అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి వివరించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి కె.సందీప్ కుమార్, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.ఆచారి, కన్వీనర్ టేకు సత్యనారాయణ, నాయకులు కె.రాంబాబు, బి.దేవుడు, టి.మోహనరావు, ఎ.నాగభూషణరావు, బి.సాంబమూర్తి మాట్లాడుతూ భగవాన్ విశ్వకర్మ ప్రాముఖ్యతను వివరించారు. అసోసియేషన్ల ప్రతినిధులు ఈ సందర్భంగా తమ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, జెడిపి విటి రామారావు, సర్వే ఎడి త్రివిక్రమరావు, బిసి సహకార సొసైటీ ఈడి పెంటోజీరావు, డిబిసిడబ్ల్యూఓ యశోధనరావు, రాజులమ్మ, శ్యామలాకుమారి, వసతి గృహ సంక్షేమాధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పారిశుద్ధ్యం తోనే సంపూర్ణ ఆరోగ్యం

నులిపురుగుల వల్ల ఎదుగుదల ఉండదు

జిల్లా ఇమునైజేషన్ అధికారి అచ్యుతా కుమారి

విశాలాంధ్ర-డెంకాడ: పిల్లలకు నులి పురుగులు ఉండటం వల్ల శారీరకంగా మానసికంగా ఎదుగుదల ఉండదని జిల్లా ఇమునైజేషన్ అధికారి ఆర్ అచ్యుతా కుమారి అన్నారు మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అక్కివరం ఆదర్శ పాఠశాలలో నులిపురుగులకు సంబంధించిన ట్యాబ్లెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ .సంధ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్ .రత్నకుమారి హెల్త్ సూపర్వైజర్ కే. గురుభక్తులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీపీ ఇప్పిరి ఆధ్వర్యంలో...

చీపురుపల్లి : వ్యక్తిగత పారిశుధ్యంతోనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలరని చీపురుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిరి వెంకట నరసమ్మ అన్నారు. మంగళవారం నాడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రాంగణంలో గురుకుల విద్యార్థినిలకు కర్లాం పిహెచ్సి ఆధ్వర్యంలో నులిపురుగుల నిర్మూలన మాత్రను విద్యార్థుల చేత మింగించారు. జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామలింగాపురం సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, ఎంపీడీవో కె. రామకృష్ణంరాజు, ప్రిన్సిపాల్ రాణి శ్రీ, కర్లాం సిహెచ్ఓ బి. కమల కుమారి , వార్డు మెంబర్ ఇప్పిలి కృష్ణ, ప్రభాత్ కుమార్, కర్లాం పిహెచ్ సిబ్బంది వి. శామ్యూల్, నాగచైతన్య, వినోద్, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-దత్తిరాజేరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోరపు కొత్తవలస పరిధిలోగల డాక్టర్ పి. స్రవంతి వైద్యాధికారి ఆధ్వర్యంలో మంగళవారం అన్ని అంగన్వాడి కేంద్రాలు, మరడాం, టి బూర్జివలస జిల్లా పరిషత్ పాఠశాల, కాలేజీల్లోనూ 1 నుంచి 19 సంవత్సరాలు వయసుగల పిల్లలకు నులిపురుగులు నివారణకు ఆల్బెండజోళ్ మాత్రలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2471 మంది పిల్లలకు లక్ష్యం కాగా 2342 మంది పిల్లలకు ఇచ్చామన్నారు. కార్యక్రమంలోసర్పంచ్డి క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయులు బంగారరాజు,వి.గిరిబాబు హెల్త్ ఎడ్యుకేటర్, బి మురళి, ఎం పి హెచ్ ఈ ఓ, ఆర్ శ్రీనివాసరావు, పర్యవేక్షకుడు, సి.హెచ్. ఓ లు ఏ.ఎన్.ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జెడివలసలో స్వచ్ఛతా హీసేవా

విశాలాంధ్ర-జామి: మండలంలోని జెడివలస గ్రామంలో ముంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి శివకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ చిటికిరెడ్డి రామునాయుడు, ఉపసర్పంచ్ మెరపల లక్ష్మి, వార్డు సభ్యులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామ టీడీపీ నేత గొర్లె ఎర్నాయుడు, స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది సైతం ఈర్యాలీలో పాల్గొనగా పాఠశాల విద్యార్థులు నినాదాలు చేసారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచు కోవాలని, పచ్చని పల్లెలు దేశానికి మంచి గుర్తింపు తీసుకువస్తాయని చిన్నారులకు పలువురు వివరించారు. గ్రామంలోని పలు వీదులలో పరిశుభ్రతా కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగు మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర -వేపాడ : మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో గల విద్యార్థిని విద్యార్థులకు నులు పురుగు మాత్రలయిన ఆల్బెండజల్‌మాత్రలు పంపిణీ చేశారు. వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి -2 పి. బాల భాస్కరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ఆంజనేయులు,పి. హెచ్.సి, సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిఎంఆర్ ఐటీ లో స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-రాజాం: దేశవ్యాప్తంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక జి.ఎం.ఆర్.ఐ.టి. ఎన్ఎస్ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ఎల్.వి.ఆర్. ఎస్.వి.ప్రసాద్ 'స్వచ్ఛతా సేవ-2024' కార్యక్రమాన్నిలాంఛనంగా ప్రారంభించారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ 2017 సంవత్సరం నుంచి తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం "స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత" అనే నినాదంతో 15 రోజుల పాటు తమ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు వివిధ స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళిక తయారు చేసుకున్నారని, అందులో భాగంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1లోగా ఆయా ప్రాంతాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. అలాగే మానవ హారం (హ్యూమన్ చైన్), మొక్క లు నాటే కార్యక్రమం చేశారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. తొలిరోజున కళాశాల ఆవరణలోభారీ స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డా.వి.రాంబాబు, ఎన్.ఎస్.ఎస్.ప్రొగ్రాము ఆఫీసర్ డా.కె.వి.ఎస్.ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని నవరాత్రి మహోత్సవాలలో భారీ అన్నదానం

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఈరోజు వినాయక నవరాత్రి ఉత్సవాలులో 11వరోజులో భాగంగా చీపురుపల్లి పట్టణం బ్రిడ్జిడౌన్, రామాంజనేయ కాలనీ, కస్పావీధిలో గణేష్ పెండల్ కమిటీ సభ్యులు నెలకొల్పిన గణేష్ పెండల్ వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి, వైసీపీ చీపురుపల్లి మండల అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి, విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పాల్గొని గణేష్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు అన్నారు. ఈ ఆనందంతో నిర్వహించే ఈ వేడుకలో భాగంగా, నిమజ్జన సమయంలో కొన్ని జాగ్రత్తలను కూడా పాటించాలి. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చీపురుపల్లి మండల అధ్యక్షులు, జడ్పిటిసి ప్రతినిధి, విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, ఇప్పిలి కృష్ణ, బాయ్స్ హైస్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, మొండేటి శ్రీను (గాజుల శ్రీను), శివాలయం డైరక్టర్ ప్రభాత్ కుమార్, యమ్.కృష్ణ, డబ్బాడ ఆనంద్, నాగచైతన్య, వినోద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొటారుపల్లి జంక్షన్ లో ర్యాలీ

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం కొటారుపల్లి జంక్షన్ వద్ద స్వచ్ఛత హరి కార్యక్రమంలో భాగంగా వెలుగు ఏపీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ ఆ మానవహారంనిర్వహించడం జరిగింది. వెలుగు ఏటీఎంలు సీసీలు వివో ఏలు గ్రామ సంఘ ఓబి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించలేని సమావేశాలు ఎందుకు?

సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం

విశాలాంధ్ర -చీపురుపల్లి : గ్రామాల వారీగా పంచాయతీల వారీగా నెలకొన్న సమస్యలను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకు వస్తున్నప్పటికీ వాటి పరిష్కారం జరపకపోవడంతో ఎన్ని సమావేశాలు నిర్వహించి ఏమిటి లాభమని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. మంగళవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులను ప్రశ్నించారు. ప్రత్యేకించి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు తమ నివేదిక సమర్పిస్తుండగా పలువురు సర్పంచులు ఎంపీటీసీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో నీటి సరఫరాకు సంబంధించి పలు రకాల సమస్యలు నిత్యం దర్శనమిస్తున్నప్పటికీ పరిష్కారం చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించడం పట్ల సభ్యులు ధ్వజమెత్తారు. గ్రామాల్లో త్రాగునీటికి సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు కనీసం గ్రామ సర్పంచులకు గాని ఎంపీటీసీలు గాని తెలియకుండానే అధికారులు ఇష్టారాజ్యంగా గ్రామాల్లో పర్యటించి అసంపూర్తిగా పనులను పూర్తి చేస్తున్నారంటూ సభ్యులు మండిపడ్డారు. గ్రామ సర్పంచులు గా ఎంపీటీసీలుగా తాము పలుమార్లు సమస్యలు వివరించినప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం విచారకరం అన్నారు. చీపురుపల్లి మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో గల పంచాయతీలలో నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు గురై వారికి సరైన న్యాయం చేయలేకపోతున్నామంటూ సభ్యులు వాపోయారు. గ్రామాల్లో రెండు మూడు వాటర్ ట్యాంకులు ఉన్నప్పటికీ వాటిలో నీటిని నింపి సమయానుకూలంగా సరఫరా చేయడానికి అవసరమైన పనివారు లేకపోవడంతో గ్రామీణ నీటి సరఫరా లక్ష్యం దెబ్బతింటుందని వారు వివరించారు. ట్యాంకుల్లో ఉన్న నీటిని వీధుల వారీగా సరఫరా చేయటానికి పదివేల రూపాయలకు ఓ వ్యక్తిని నియమించి అతని ద్వారా నీటి సరఫరా జరిపితే గ్రామాల వారీగా నీటి సరఫరా సమస్యలు తగ్గుతాయని సభ్యులు సూచించారు. ఇదే సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ కనీసం పట్టించుకోవటం లేదని సభ్యులు వాపోయారు. నీటి సరఫరా విభాగంలో తలెత్తుతున్న పలు సాంకేతిక లోపాలకు సైతం అధికారులు తమకు తెలియజేయడం లేదని సభ్యులు వాపోయారు. ఈ సమస్యపై మండల పరిషత్ పాలకవర్గం కలుగజేసుకొని ఇక ముందు ఇటువంటి తప్పిదాలు జరగ కుండా అధికారులు జాగ్రత్త పడాలని సూచించారు. అదేవిధంగా రహదారులు భవనాల శాఖకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి చీపురుపల్లి పట్టణము నుండి గ్రామీణ ప్రాంతాల వరకు రోడ్డులకు ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించి ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులు కోరారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందిస్తూ చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో ఏడు మండలాల నుండి 56 లక్షల వ్యయంతో జంగిల్ క్లియరెన్స్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఈ నెలాఖరునాటికి పనులను పూర్తి చేసి ప్రమాదాల నివారణకు కృషి జరుపుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉపాధి హామీకి సంబంధించి ఇటీవల జరిగిన గ్రామసభలలో గుర్తించిన పనులను 13 కోట్ల 80 లక్షల వ్యయముతో ప్రతిపాదన పంపించామని సంబంధిత అధికారులు సభ్యులు కి వివరించారు. ఇదిలా ఉండగా విద్యాశాఖకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారి నివేదిక సమర్పిస్తుండగా సభ్యులు అడ్డు తగిలి విద్యాశాఖ పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని దేవర పొదిలం పాఠశాలలో గతంలో శత శాతం మంది విద్యార్థులు స్కూలుకి హాజరైనప్పటికీ ఉపాధ్యాయులు లేని కారణంగా సగానికి పైగా విద్యార్థులు టీసీలను తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళిపోతున్నారంటూ విద్యాశాఖ నిర్లక్ష్యం పట్ల అధికారులు దజమెత్తారు. గతంలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ కంటి తుడుపుగా డిప్యూటేషన్ పైన కొంతమంది ఉపాధ్యాయులు నియమించినప్పటికీ 15 రోజులు వ్యవధిలో ఆ ఉపాధ్యాయులు తిరిగి వెళ్ళిపోవడంతో పాఠశాల పరిస్థితి అధ్వానంగా తయారయింది అన్నారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించి దేవర పొదిలాము పాఠశాలను పూర్వస్థితికి తీసుకురావాలని నిమ్మలవలస, దేవరపుదిలం, గ్రామాల సర్పంచులు అధికారులు కోరారు. నాడు నేడు కింద ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పాఠశాల వారీగా శత శాతం ఖర్చు చేయడం పట్ల సంబంధిత అధికారులు నివేదించిన నివేదికను సభ్యులు అంగీకరించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య, వెలుగు, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ, తదితర అధికారులు శాఖల వారీగా నివేదికలను సమర్పించారు. ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జడ్పిటిసి వలి రెడ్డి శిరీష, మండల ఉపాధ్యక్షురాలు కరిమజ్జి వెంకట నరసమ్మ, ఎంపీడీవో కే రామకృష్ణ రాజు, తాసిల్దార్ ఎం రాజారావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

కాలం రాజుపేట లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని కాలం రాజు పేట గ్రామంలో మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతోనే వ్యాధులు ప్రభల కొండ ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సెక్రెటరీ ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

మండలంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-మెరకముడిదాం: ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆరోగ్యమే మహాభాగ్యంగా, పరిసరాల, పరిశుభ్రంగా ఉండాలని మొదలగు నినాదాలు చేస్తూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా కార్యక్రమమునకు ఎంపీడీఓ ఎం. రత్నం, విస్తరణ అధికారి పుష్పారావు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అన్నట్లు ప్రతి గ్రామం, పల్లెలు, పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం మొక్కలు నాటారు .డిప్యూటీ తహసిల్దార్ గిరిధర్, ఏఓ వి వి రమణమూర్తి, ఎంఈఓ 2 ధర్మశ్రీ, ఇంచార్జ్ ఏ పీ ఓ నరేంద్ర కుమార్, కస్తూరిబాయ్ ప్రిన్సిపాల్ కౌశ్య బేగం, ఎపిఎం ఉమామహేశ్వరరావు, సర్వేర్ శ్రీనివాస్ రావు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో స్వచ్ఛత హే సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరంలో మంగళవారం జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా ఆధ్వర్యంలో స్వచ్ఛత హే సేవా కార్యక్రమం లు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రారంభించి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చి వివిధ శాఖలకు చెందిన అధికారులు విద్యార్థిని విద్యార్థులు వెలుగు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు అనంతరం జంక్షన్లో మానవహారం చేపట్టారు ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ తెలిపారు అనంతరం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద చెత్తను సీఈవో శ్రీధర్ రాజా, ఎంపీడీవో తదితరులు క్లీన్ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక వైస్ ఎంపీపీలు వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు మరియు ఈవోపీఆర్డి పప్పు సుదర్శనం వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ పార్వతి, ఎంపీటీసీ గౌరీ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-బాడంగి: మండలంలో లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ పాలవలస పార్వతి ఎంపీటీసీ పాలవలస గౌరీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ యోగేష్ మంగళవారం ప్రారంభించడం జరిగింది. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పరిష్కరించుకొని సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు జరిగే ఈ యొక్క కార్యక్రమంలో ప్రతిరోజు పచ్చదనం పరిశుభ్రత, డ్రింకింగ్ వాటర్ క్లోరొనేషన్ మొక్కలు నాటడం శానిటేషన్ హెల్త్ క్యాంప్ లు ఆరోగ్య పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించే ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఎంపిటిసి పాలవలస గౌరి రాష్ట్ర టిడిపి ఎస్టి సెల్ జనరల్ సెక్రెటరీ అన్నారు.

ప్రధాని మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు మెరుగైన నివాసం : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : ప్రధానిమంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు మెరుగైన నివాస సదుపాయం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెల్లడించారు. నెల్లిమర్లలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రవ్వానాని, అంబళ్ల అప్పలనాయుడు, కరుమజ్జి గోవింద, ఎంపీడీఓ జి గిరిబాల, హౌసింగ్ డి ఇ మురళి, కమిషనర్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించే డీజే సౌండ్ సిస్టం వినియోగిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ



విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోగల డిజె సౌండ్ సిస్టం యజమానులు ప్రజలకు ఇబ్బంది పడే అధిక శబ్దాలతో సౌండ్ సిస్టం వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సిఐ సతీష్ కుమార్ డీజే సిస్టం యాజమాన్యాలను హెచ్చరించారు. డిజెలను ఎక్విప్మెంట్ కలిగిన వ్యక్తులనీ పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారందరికీ డిజె సౌండ్ సిస్టం వాడుటకు గల నిబంధనలు వివరించారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగిన చట్ట ప్రకారం డిజె సౌండ్ సిస్టంను సీజ్ చేసి వారిపై తగు చర్యలు తీసుకుంటామని అవగాహన కల్పించారు. ఎస్ఐ ఆర్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.